మాధవశతకము

SL NO. ~~[illegible]~~ 671

13632

మాధవశతకము.

670 / 1160

గ్రంథకర్త

జనగంటి పున్నయ్యాచారి

అప్పికట్ల.

ఓమ్

శ్రీసద్గురుపరబ్రహ్మణేనమః

మాధవశతకము.

ఇది

శ్రీ సద్గురుసేవాధురీణుండును

అప్పికట్లపురీ నివాసుండును

కమ్మకులచంద్రుండును ఇనగంటి నర

సింహచౌదరి భావమాంబికాగర్భ సంజనితుం

డును ఆశుకవీంద్రుండును శతావధానియును.

విబుధజన విధేయుఁడైన

పున్నయ్యచౌదరిచే

రచింపఁబడియె.

ప్రథమముద్రణము.

1000 ప్రతులు

విజయముద్రాక్షరశాల, బాపట్ల.

1924

కాపీరైట్ రిజిష్టర్డు

దీనివెల రు. 0—4—0.

VIJAYA PRESS,
BAPATLA.

ఓం

శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః.

మా ధ వ శ త క ము.

ఉ. శ్రీమదఖండమై విబుధ♦సేవ్యమునై మునిబృందవంద్యమై
శ్యామలవర్ణమై దనుజ ♦ సంహరణైక విశేషపూజ్యమై
కామవికారదూరమయి ♦ కాంచనవస్త్రము గల్గియున్ననీ
కోమలరూపమారయఁగఁ♦గోరిక గల్గినదయ్య మాధవా. ౧

ఉ. శ్రీరమణీయమై వెలయు♦చిన్మయరూపుఁడవైన నిన్ను మున్
నారదపుండరీక సుర ♦ నాథుఁడు మున్నగు వారు చూడఁగా
నేరక ధ్యానయోగులయి ♦ నీపదసేవ యొనర్చియుండ నే
నారయఁబూనియుంట పరి♦హాసముగానగునేమొ మాధవా. ౨

ఉ. ఏనుసముద్రముల్ నదులు♦వృక్షములాకస మగ్నివాయువుల్
మేడలు మిద్దెలద్దములు ♦ మేదిని తారలు పర్వతావళుల్
గోడలు ద్వారముల్ మొదలు♦లోకములన్నియు నీవెగాన నిన్
జూడఁగ లేనటన్నఁగడు♦చోద్యముగానగునేమొ మాధవా. 3

ఉ. శౌరిముకుందకేశవ ని♦శాచరభంజన సారసాక్ష బృం
దారకపోషణాభుజగ♦తల్పజనార్దన మానిరక్షణా
సూరిజనావనా కుజన♦శోషణ శార్ఙ్గి సుపర్ణవాహనా
వారిజనాభ సూర్యకుల♦పావనగోత్రధరారమాధవా. ౪

ఉ. సోమకరాక్షసుండనెడు♦శూరుఁడు వేదము లబ్ధిముంచఁగా
దామరసోద్భవుండు పరి♦తాపముఁజెందుటఁజూచి చేపవై
సోమకుఁదుంచియానిగమ♦సూత్రములెల్లను దమ్మిచూలికిన్
బేర్మినొసంగినాఁడవసి♦వింటిని నీదు యశంబుమాధవా. ౫

ఉ. దేవతలున్నిశాచరులు♦ధీరణిసాగరమున్ మధింప నీ
వేవరకూర్మరూపివయి♦యాప్సితముల్ నెరవేర్పగా సుధన్
క్రీవిగదీసినారలట♦నిర్జరబృందము పూర్వదేవతల్
గావుననిన్ను నమ్మికొనఁ♦గష్టములెన్నఁడు లేవుమాధవా. ౬

ఉ. కక్షకుకాలుద్రివ్వత్రిజ♦గంబులనాశనమొందఁజేయఁగా
దీక్షనుబూనియున్న రణ♦ధీరుఁడు క్రూరుఁడు పాపుఁడౌ హిర
ణ్యాక్షునిఁదుంచినాఁడవు మ♦హాద్భుతమైనవరాహరూపివై
సాక్షివిగాన నన్నిటికి♦సాధ్యముసర్వము నీకుమాధవా. ౭

ఉ. శ్రీధరశ్రీధరాయనుచుఁ♦జిత్తములోన్స్మరియించుచున్న ప్ర
హ్లాదునిఁజేరి శ్రీధరుని♦నర్చనసేయఁగరాదటంచు సం
బోధనచే హిరణ్యకశి♦పుండు సుతున్ మఱలింపలేక బల్
బాధలుబెట్టుతండ్రిని స♦భాస్థలి గూల్చితివయ్యమాధవా. ౮

ఉ. వంచకుఁడై సురాళిని♦స్వర్గమునందు వసింపకుండ బా
ధించఁదలంచి క్రొవ్వున మ♦దించి చరించి విరించికిన్ సదా
మించియసాధ్యుఁడై సకల♦మేదిని గెల్చి యజేయుఁడౌ బలిన్
వంచనఁజేసి త్రొక్కితివి♦వామనరూపముదాల్చి మాధవా. ౯

ఉ. తజ్ఞులు మెచ్చు ధర్మములఁ♦దప్పి చరించుచు నిత్యమున్ బరా
వజ్ఞత సల్పుచున్ బుధుల♦బాధల బెట్టినయట్టి రాజులన్
ప్రాజ్ఞవిదూరులన్ బరశు♦రాముఁడవై దునుమాడినావు నీ
ప్రజ్ఞ బరీక్షఁ జేయఁగఁ ద♦రంబె విధాతృనకైన మాధవా. ౧౦

ఉ. తామరసోద్భవాది సుర♦తండములెల్ల దశాస్యు చేత బల్
బాములఁ జెంది తాళక వి♦పజ్జన బాంధవ కేశవా పరం
ధామ ముకుంద నీకు శర♦ణంబని వేఁడఁగ రావణాసురున్
రాముఁడవై వధించితివి♦రాజ్యము తమ్మునకిచ్చి మాధవా. ౧౧

ఉ. ధారుణి సజ్జనుల్ ఖలుల♦దాడి సహింపఁగ లేక దీనులై
దారిఁగనంగరాక మది♦తల్లడిలన్ బలరామమూర్తివై
గారవమొప్ప వర్ధిలుచుఁ♦గౌరవపాండవ యాదవాదులన్
జేరిచి దుష్టులన్ దునిమి♦శిష్టుల బ్రోచితివయ్య మాధవా. ౧౨

ఉ. అర్థవిహీనులన్ ధనికు♦లైన జనావళినిన్ బ్రజాళినిన్
పార్థివులన్ మనీషులను♦బామరులన్ బహునీచజన్ములన్
సార్థకులన్ సమస్తమును♦సాక్షివిగాఁ బరికించుచుందు భా
వార్థము బుద్ధరూపమని♦యార్యులు చెప్పిరి మున్ను మాధవా.

ఉ. గాఢముగాఁజరించి బుధకోటులఁగూళలవేరుజేసి యా
మూఢమతప్రజాళినొకమూలకుఁజేర్చుటెగాక వారలన్
గాఢబలంబుఁజూపికడకండలుపేర్వులుఁజీల్చిచంపనా
రూఢతనీవుశ్రీకలికిరూపముఁదాల్చెదవయ్యమాధవా. ౧౪

ఉ. దేహముశాశ్వతంబనిమదిన్దలపోయుచుమూఢచిత్తుఁడై
మోహమునన్దగుల్కొని ముముక్షువుగాకభవాగ్నిచేతవ్యా
మోహితుఁడైనవానికియముండుశ్రమల్గలిగించుగానసం
దేహములేకనామనసునీవయిఁజేర్చితినయ్యమాధవా. ౧౫

ఉ. వాసవసన్నుతాభువనవర్ధనభోగిశయాన సంతతా
భ్యాస వశంవదాసుజనపాలనపూతచరిత్ర శ్రీమనో
ల్లాసవిచిత్రమోహన విలాస విశేషవికాస భూషణా
దాసహృదబ్జభృంగకుమతవ్రతభంగశుభాంగమాధవా. ౧౬

ఉ. నాలుగువేదముల్చదివినన్ స్మృతులన్బఠియించినేర్చినన్
లోలతనారుశాస్త్రములలోఁగలసంగతులన్గ్రహించినన్
గోలయెగాకయందుఁగలగోప్యమెఱింగిన నీవుదక్కనిం
కేలెఱువారలీజగతికెవ్వరులేరుగదయ్యమాధవా. ౧౭

ఉ. నీదయలేకయున్న ధరణీస్థలిపాలనసేయు పార్థివుల్
బీదతనంబుఁ జెందుదురుపేదలునీదు కటాక్షమున్నచో
భూధవులై చెలంగుదురమోఘయశః పరిపూర్ణమూర్తులై
నీదరిఁజేరినాఁడననునీకరుణాంబుధిఁ దేర్చుమాధవా. ౧౮

ఉ. సారసపత్రనేత్ర మధు♦జైత్రమహాబలఘోరదైత్య సం
హారకముఖ్యసూత్ర దురి♦తావళి బంధలతాలవిత్ర బృం
దారకనాథమిత్రముని♦మండవినిర్మల హృత్సరోజ సం
చారచరిత్ర గోత్రధర♦చారుపయోధరగాత్రమాధవా. ౧౯

ఉ. కమ్మనితేనియల్ చిలుకు♦కైతను నీపయి గుమ్మరించనా
నెమ్మనమూనె నేనొక మ♦నీషివరుండనుగాను పంచకా
వ్యమ్ములునేర్చియుండను ప♦దార్థవిచక్షణ జేయుశక్తి లే
శమ్మును లేదుగానఁ గొన♦సాఁగునొ సాఁగదొ శ్రీరమాధవా

ఉ. అన్నవగున్న మావిచిగు♦రాకులు మెక్కుచు చొక్కకోయిలే
తెన్నన నేగదో పొలవ♦తీవియలాకులకై యదేవిధిన్
గొన్ని చరిత్రలుండినను♦గోరదు నా మది నీచరిత్రమే
యన్ని విధంబులన్ దలచి♦హాయినిబొందుచునుందు మాధవా

ఉ. వన్నెలు చిన్నెలున్ గలుగు♦బంగరుపుట్టము బర్హిపింఛమున్
తిన్ననితమ్మికన్గవ సు♦నీలపయోద నిభాంగసంపదన్
పున్నమ వెన్నెలన్ మిగిలి♦ముద్దులుగుల్కెడి లేతనవ్వు నా
కన్నులపండువౌనటులఁ♦గాంచుదునో గనలేనొ మాధవా.

ఉ. గోపులగోపికామణులఁ♦గూరిమిమీరఁగఁ గాచి రుక్మిణీ
దేవిని సత్యభామనొక♦తీరుగ నేలిన భాతిఁ దోఁపఁ బ్ర
జ్ఞావిభవంబు జూపుచు ప♦సందగు సందెలజోడు ఝుంఝుణా
రావములీననాడెడు వి♦రాజితరూపము జూపు మాధవా. ౨౩

ఉ. చిత్రముగాదెగర్విత ని◆శాచరరాజ సమూహతంత్రివై
చిత్రవిఖండకాండవయి◆జెన్నలరారెడు నీకు గోపికా
పుత్రికలట్టివచ్చితరి◆ముద్దులు మెక్కెనఁగ యశోదయే
మాత్రమటంచురోలఁగటి◆మాత్రమెపీవునగట్టె మాధవా ౨౪

ఉ. చల్లదనంపుచూపులు ప◆సందులుగుల్కెడు నాట్యసంపదల్
తెల్లనిలేతనవ్వకదు◆తియ్యపలొల్కెడి ముద్దుపల్కులున్
ఫుల్లసరోరుహాననము◆ మోహనశోభిత వేణుదండమున్
మెల్లగపొంచిగాంచెద సు◆మీ కనునేర్పుతొ శ్రీరమాధవా.

ఉ. పెండెలుకీనఁగాఁడులసి◆ పేరులగుత్తులు గట్టియందమై
విందొనరించుచుండనొక◆పిల్లనగ్రోవినిబట్టి నీటుగా
సిందురమద్దివచ్చని ప◆సిండిమెరుంగు పటంబుదాల్చినా
ముందరనిల్వకున్న నెటు◆ మ్రొక్కఁగలాఁడనయారెమాధవా

ఉ. మా మనుజంపినావు పలు◆మారులుగొల్లలపాలుద్రావి మా
రాములుజేసినావు నది◆రాతిరివెన్నలదోచినావు పెన్
బాములదొక్కినావు మరి◆బావమరందినిగొట్టినావు ని
న్నేమనవచ్చుఁగొండవయి◆కెత్తినసామినమామిమాధవా.

ఉ. ముమ్మొనవాలుఁదాల్చు దొర◆ముద్దులచేడియగంగనీదు పా
దమ్మునునుద్భవించెనట◆తమ్మియనన్ దనరారు పొక్కిలిన్
బమ్మజనించియుండెనట◆భారమొకింతయులేక పద్మజాం
డమ్మునుకుక్షినుంచితట◆నాకొకమారిటుజూపుమాధవా ౨౮

ఉ. బాలరసాలసాల నవ♦పల్లవకోమల కావ్యకన్యకన్
గూళలకీయనంచు ఘను♦కోవిదవర్యుఁడు పోతరాజు పే
రోలగమందుఁజాటిన మ♦హోక్తినవారిత భక్తితోడనేఁ
దాలిచి మస్తకానకయి♦తంబులునీపయిఁగూర్తుమాధవా. ౨౯

ఉ॥ చేతినిదాళములూని యొక ♦ చేతను దంబురఁబట్టి భక్తితోఁ
బాతరలాడుచున్ గుణకు♦పాటలఁబాడుచు సొక్కఁజేయఁగా
నాతరమా యతీంద్రుఁడగు♦నారదమౌనికిఁజెల్లు నేనయో
పాతకుఁడన్ విమూఢుఁడను♦బామరుఁడన్ గరుణించుమాధవా॥

ఉ॥ చుక్కలుచందమామ రవి♦శూలిపితామహుఁడాకసంబు పెం
పెక్కఁజలించు వాయువుమ♦హీస్థలి నీరమువీతిహోత్రుఁడున్
రక్కసిమూఁకలున్ విబుధ ♦ రాజినగంబులు లేనినాఁడు నీ
వొక్కఁడ వెట్టులుంటివో మ♦హోజ్వలరూపుఁడవై రమాధవా॥

ఉ॥ ఓపురుషాగ్రణీ! విలసి ♦ తోరగరాజశయాన శౌరి స
ద్వాపదరాతి మానిహృద♦యాంబుజభృంగశుభాంగభక్తసం
తాపవినాశ దుర్మతవి♦దార కరీంద్రవిచార కాననో
ద్దీపిత వీతిహోత్ర నగ ♦ ధీరపవిత్రచరిత్ర మాధవా॥ ౩౨

ఉ॥ వారినివల్వలన్ విడచి ♦ వారిజనేత్రలు హేమసుందరా
కారిణులందగత్తెలు వి ♦ కాసముఖుల్ గజగాములోయనన్
గేరెడి గొల్లజవ్వనలు ♦ క్రీడలుసల్పుచునుండఁ గట్టుపైఁ
జీరెలు దొంగలించిన వి♦శేషము దేమొ యెఱుంగమాధవా॥

ఉ॥ సారవిహీనమైన భవ • సాగరమందు మునింగి తేలఁగా
నేరువు లేక మానసము • నీరసమై కృశియించుచుండె వి
స్తారయశోవిలాస పరి • తాపము మాన్పెడి వాఁడవీవగా
కేరుగలారు నాకు తెర • వెయ్యది శీఘ్రమె ప్రోవుమాధవా ॥

ఉ॥ సమ్మతిలేనివారు పలు • శాస్త్రములన్ దిలకించి హానిసా
రమ్ముఁగనంగలేక తమ • ప్రజ్ఞలె ముఖ్యముగాఁగ నెంచి భే
దమ్ములఁ బెంపుఁజేసెడి మ•తమ్ముల చర్చలు సల్పి నీదుపా
దమ్ములఁ గొల్వ నేర్చెడి వి•ధమ్ముఁ గ్రహించరు శ్రీరమాధవా ॥

ఉ॥ సౌరము వీరశైవమును • శైవము ద్వైతము సాంఖ్యభావముల్
భైరవ వల్లభాద్వయిత • వార్త్రిక తార్కిక బౌద్ధజైనముల్
సారము గోరువారలకు • చాటుచునుందును నీదుపాదమం
దారమరందపానము వి • నాగతి లేదని శ్రీరమాధవా ॥ ౩౬.

ఉ॥ లాలనుబోసి తల్లి కను•లన్ నును కాటుక దిద్ది ప్రేమతో
పాలనొసంగి జోలయని • పాటలబాడుచు చందనంబుతో
ఫాలమలంకరించి యొక • పక్కనమర్చ పనందుమీర ను
య్యాలల నూపు బాల్యమక•టా నినుగొల్వను శ్రీరమాధవా ॥

ఉ॥ కూరిమితోడ కుఱ్ఱలను • గూడి చరించుచుఁ జిల్లపేకలున్
బారులు బంతులీతలును • వామనగుంటలు గోలుగాయలున్
ధారుణి కూఁదుగుంటులును • దాఁగిలిమూతలనాడుచుండు కౌ
మారము నీదుధ్యానమున•మాత్రము సేయదు శ్రీరమాధవా ॥

ఉ॥ చందనగంధమున్ పునుగు ◆ సన్నజాజులుమల్లెమొగ్గలున్
పందిరిమంచముల్ తళుకు ◆ బంగరుసొమ్ములుపట్టుసెల్వలున్
సుందరమందగామినుల ◆ చుట్టరికంబులుగోరిమోహమున్
జెందుదుయౌవనంబు నినుఁ ◆ జేరగనీదుగదారమాధవా॥ ౩౯

ఉ॥ కోడలుగొట్టఁగూతురతి ◆ కోపముఁజెందఁగుమారుఁడేవ పో
రాడగభార్యక్రూరపుకు ◆ యుల్ గృశియించుచునుండి కోపమున్
జూడగకన్నులేక చెవి ◆ జొచ్చక మాటలుదంతమూడ న
ల్లాడెదువృద్ధకాలమక ◆ టా నినుగొల్వనీదుమాధవా॥ ౪౦

ఉ॥ చీరెలులేవుకట్టుకొనఁ ◆ జెంబులులేవు కుమా రెకేయ సం
బారము లేదుకూరలకు ◆ బంగరుగాజులులేవు చేతులన్
బోరినలాభమేమిఁకను ◆ బోయెదనాతలితండ్రియింటికిం
చానడిఁబెట్టుభార్య యపు ◆ గా నినువేడఁగనీదుమాధవా॥ ౪౧

ఉ॥ కోడెలు గేదెలావులును ◆ గొఱ్ఱెలుచేలు మెఱుంగునీరు మా
రాడికమార్చిపంచుమన ◆ యమ్మకునాలుగు రోజులెక్కనే
కూడిడినాముసిదు నతి ◆ కొంచెముమాస్థలమూడ్చునంచు బో
రాడెడిసోదరుల్ తమవ ◆ దాజ్జములన్ గననీరుమాధవా॥ ౪౨

ఉ॥ నీటురుమాలలున్ వసిడి ◆ నీటెనలందిన నుచ్చుటోపి బల్
ధాటిఁజెలంగుసేల్వలు క ◆ ళావరుయుంగరముల్ బనారసులాం
కోటులొపంగులేదనుచు ◆ గొన్నెడియుల్కలమారియుల్లుఁ జే
నాఁటికిఁగూడనిన్ను శర ◆ ణంబననీఁడుగదారమాధవా॥ ౪౩

ఉ॥ చల్లపెరుంగుపాలు తరి ♦ సన్ననిబియ్యము పైడిలీగెతో
నల్లినసానుకంబె కడి ♦ యంబులుకాసులు దోచికన్న వా
రిల్లునుగుల్లజేసి తన ♦ కేమియులేదని వీధివారితో
నల్లరిఁజేయుచెల్లెలవు ♦ రానిను వేడఁగనీదుమాధవా॥ ౪౪

ఉ॥ బొమ్మలుకాగితంబులును ♦ పుస్తకముల్ బలపాలువల్వలున్
సొమ్ములుకానులద్దములు ♦ సూదులు సబ్బులు జేడిపవ్వ పా
కమ్ములుగాక వెన్నెలను ♦ గాయుచునుండెడి చందమామ నే
డెమ్మెనిపోరుబిడ్డలు మం ♦ దిన్ నినునమ్మఁగనీరుమాధవా॥ ౪౫

ఉ॥ విత్తనముల్ విడల్చి తడి ♦ వేమరుగట్టి హారముల్ చెలంగ పెం
పెత్తినవారుదీసి బలం ♦ మెక్కిన మళ్లనునాటి కల్పనే
చెత్తనుదీసి గట్లనిడి ♦ చేలను పైరునుగోసి నూర్చి వ
డ్లెత్తుకపోవుసేద్య ము రె ♦ రే నినుగొల్వదు శ్రీరమాధవా॥ ౪౬

ఉ॥ గ్రామములన్ జరించి పెన ♦ గల్ ధనియాలుపొగాకుమిర్చియా
సాములగొబ్బద్దచొకఁగొని ♦ ధాన్యము ముఁగోరి గిరాకిఁజూచి కో
స్తాముని షీలకమ్మకము ♦ సల్పి పదింతలు లాభ మొందు మా
రాముడి బేరమొల్లు నిను ♦ ప్రార్థన సేయఁగనిచ్చు మాధవా॥ ౪౭

ఉ॥ భోగములన్ మరంగి వెట ♦ పున్ గడదూరము జేసి సత్యమున్
త్యాగమొనర్చి జీతమెప ♦ ధానముగా గమనించి నేర్పుతో
కాగితముల్ లిఖించియొక ♦ కాసుమొదల్ పదివేలుగూర్చును
ద్యోగమునిన్ను జేరగలఁ ♦ యుక్తి గ్రహించను శ్రీరమాధవా॥ ౪౮

ఉ॥ రంగదనంగ సంఘటిత♦రాజితనిర్ఝరిణీ చటచ్ఛటా
భంగతరంగ ఘోషలను♦వారియువారితరీతిఁ జొచ్చి వర్ష
హాంగకనిల్చిభోరుమని♦మ్రోగెడిసంద్రము భాతి బాధలె
బ్బంగిఘటిల్లినన్ విడక♦ప్రార్థనజేసెదనిన్ను మాధవా॥ ౪౯

ఉ॥ గాలియుడంగిపోయిన న♦గంబులు గ్రుంగిన నిప్పుచల్లగాఁ
గ్రాలినఁజుక్కలూడిన జ♦గంబు లదృశ్యములై వనీవొకే
లీలవికారమొందక వి♦లీనముఁ జెందక శాశ్వతంబుగా
కాలములన్నిటన్ నిలిచి♦కాపురముందువు శ్రీరమాధవా॥ ౫౦

ఉ॥ భూరితరప్రభావపరి♦పోషితభూషితమా త్వదీయ వి
స్తారకటాక్షవీక్షణ శ♦తంబనునావ యొసంగకున్న చోఁ
క్రూరభుజంగదంత విష♦కుంభిత ఘోరపిశాచరూప సం
సారమహాబ్ధిదాటఁగవ♦శంబె విధాతృనకైన మాధవా॥ ౫౧

ఉ॥ శాత్రవసైన్యమధ్యమున♦స్యందనమాపి ప్రశాంతచిత్తుఁడై
పుత్రసుమిత్రభ్రాతృగురు♦పుంగవులన్ దిలకించి దీనతన్
క్షాత్రముమాని భీతిలి వి♦చారముఁ జెందిన క్రీడికిన్ కురు
క్షేత్రమునందు గీతలు వ♦చించిన దేశికవర్య మాధవా॥ ౫౨

ఉ॥ ఎట్లు గుణత్రయంబు సృజి♦యించితొ నిర్గుణమూర్తివై జగం
బెట్లు త్వదీయకుక్షిని వ♦హించితివో గద నిర్వికారివై
యెట్లు దశావతారముల♦నెత్తితివొక్కొ నిరంజనుండవై
యెట్లు మదీయపాపముల ♦ నన్నక ప్రోతువొ శ్రీరమాధవా।

ఉ॥ పోడిమిమీర కోయ్యలగుముల్ గమకంబులు ప్రాసలర్థముల్
గూడిరసంబుగ్లు పద గుచ్ఛములల్లగ యీతఁడె
వ్వాఁడులిఖింపగ్రంథమని బల్కకనాకలమందు తాండవం
బూనుదు దంథణంధణ ధణారవముల్ జెలువొందం మాధవా।

ఉ॥ శారదచంద్రికాజనితసారముగ్రోలు చకోరకంబు నీ
హారరసంబుద్రావఁగల దా శుకశౌనకపుండరీక పా
మీరివిభీషణాదులు రమించితరించిన నీదునామ మం
దారమరందమానకెటు నామనమన్యముఁగోరు మాధవా॥

ఉ॥ నీటగుగాయనీమణుల నృత్యవిలాసము సన్నజాజి పూఁ
దోటలతాఘుమంఘుమలు తోయజనేత్రలతోడికుల్కు స
య్యాటలుకప్పురంపు విడియంబులు చందనలేపనంబు నా
కేటికినీదయారస మొకింత స్రవింపఁగఁ జేయుమాధవా॥ ౫౬

ఉ॥ భారములేక నేవిషయవాజిఖలీనమున్ బిగించి యే
దారినిలాగనీక సుపథంబున స్వారినిదీయువిద్య నే
నేరువలేదు నీపదనీరజముల్ నెరనమ్మియున్నము
జేరనిశక్తినాకొనఁగ శీఘ్రమెప్రోవుము శ్రీరమాధవా। ౫౭

ఉ॥ సొంపుదలిర్ప కోయిల కిశోరముతియ్యని కూతగూయఁగాఁ
జంపఁదలంచువాయసము చొప్పన నామనమన్యమేమి యా
సింపకనింగనం దలఁచి సేవకుఁబూనెడివేళలందు వా
రింపగరానినిద్రముసియుందు నిదేటి యవస్థ మాధవా॥ ౫౮

ఉ॥ ద్రౌపదిఁ బ్రోచి రాతినొక ◆ కన్యగఁ జేసి కిరీటిఘోరసం
తాపము సంహరించి కరి◆నాథునిఁ గాచి కుచేలునేలి సాం
దీపునిపుత్త్రునిన్ మనిచి ◆ దీనుఁడనై విలపించుచున్న నా
పాపముఁ బాపకున్న నగు◆బాటగుఁ గాదె ధరిత్రిమాధవా॥ ౫౯

ఉ॥ మారుతమెట్లు పుష్పాడి దు◆మారము రేపునొ మిన్ను ముట్టనా
నేరములల్లి భిన్నమయి ◆ నింగి తెరంగున శూన్యమొందసం
హారముఁ జేయకున్న నణు◆మాత్రము నై వసునుమ్మి నాదుహృ
త్సారసమందు నీపదము ◆ సంకెలినై చిబిగింతు మాధవా॥ ౬౦

ఉ॥ అందమొసంగు కెం జిగురు◆టాకులఁ గేరెడి పాదముల్ రుచుల్
పొందినజాళువా తళుకు ◆ పుట్టము నాల్గుభుజంబు లిందిరా
సుందరిగల్గువక్షమును ◆ సొంపౌనగూర్చెడి నల్లచాయ నీ
మెంమున డాగినట్టు గురుతుం◆లింకెటు పోయెదవయ్య మాధవా॥

ఉ॥ సారములై ఖలాళికి వి◆చారములై యనిమేషకోటి కా
ధారములై ప్రదోషక వి◆దారములై దనుజేంద్రబృంద సం
హారములై సుమానసవి◆హారములై యసమానకీర్తి వి
స్తారములైన నీదుచరి◆తల్ వినఁగోరికగల్గె మాధవా॥ ౬౨.

ఉ॥ మానసమందు లోకపరి◆మాణము భారముగాఁగఁ దోఁచి ని
ర్యాణముఁ జేసి నీవుమహా ◆ దంబర చుంబిచటచ్ఛటచ్ఛట
ధ్వానముహార్ష్మహార్ల్లుఠద ◆ భంగతరంగ పయఃపయోధినే
పానుపుగాగ్రహింతువట◆పన్నగతల్పము వీడి మాధవా॥ ౬౩

ఉ॥ కుక్కను గొండగొట్టియను♦గోతిని గార్ధభముల్ వరాహముల్
నక్కను గొక్కెరల్ పశుగ♦ణంబుల ముట్టి మనుష్యజాతిలో
నొక్కఁడుగా జనించియు మ♦హోపకృతిల్ ఘటియించు పంచముల్
వెక్కసమౌనిశాకరిది♦ వింత ధరింపని చింత మాధవా॥ ౬౪

ఉ॥ త్రాగను గంజలేక మొ♦దాల్పగ వస్త్రములేక ఘోరమౌ
రోగముచేత గుందిన బ♦యుండను మంచములేక నూరిలో
కేగిన నంటు దోసమున♦ హీనత నొందెడు పంచముండరౌ
యేగతి జీవయాత్ర ధరి♦యించునొ నీవె వచించు మాధవా॥

ఉ॥ రెక్కలు ముక్కలౌనటుల♦ రేయిబవల్ శ్రమజేసి కొక్కముల్
బొక్కసమందు నింపి యతి♦భోగుల జేసి నుతించు పంచముల్
గుక్కలకన్న నెక్కువగ♦ గొట్టెద రావలి కేగుమంచ యో
దిక్కుదివాసిలేని జగ♦తిన్ సృజయించితివేల మాధవా॥ ౬౬

ఉ॥ లోకములోన జన్మముల♦లో నరజన్మము శ్రేష్ఠమంచు తా
టాకులలోన వ్రాసిన మ♦హాత్ముల వ్రాతల ద్రోసి పుచ్చి చీ
కాకొనరించు బూటకపు♦గాథలుఁ దిమ్మిన కారణంబుచే
కాకులకన్న నీచముగ♦ గాంతురు పంచములక్కర మాధవా॥ ౬౭

ఉ॥ నాలుగు వత్సరంబులయి♦నన్ బరిపూర్తిగ లేని కూనయౌ
బాలిక యేడ్చుచుండగ వి♦వాహముజేసి మగండు వెంటనే
కాలుని జేర నాపె కల♦కాలము దుఃఖముఁ జెందుచున్న యా
గోలను గుండెఝల్లురన♦ గుంటనె మూఢులకైన మాధవా।

ఉ॥ మానవతీమణుల్ జదువ • మంచిదిగాదట స్త్రీరజస్వలే
యైనవివాహముల్ సలుప • న్యాయముగాదట చేడెఛత్రముల్
బూనఁగగొప్పకోసమట • ముండ్లయినన్ నరె పాదరక్షలన్
మానినిదాల్చనేరమట • మాయలమారివిధుల్ రమాధవా॥

ఉ॥ భార్యలునల్వురుండిన వి • వాహపుటర్హత పూరుషాళికిన్
చర్య సతీజనావళికి • చట్టములేక మగండుచచ్చినన్
కార్యమువేరెలేదనెను • కర్ణకఠోరపు వాక్యజాలమే
యార్యుఁడువల్కె ప్రేమమది • యుందణుమాత్రములేక మాధవా

ఉ॥ మానవులైన స్త్రీలకు స • మానపు స్వేచ్ఛయొసంగకేవభా
స్థానములందుఁదావిడక • సజ్జనబృందముచేయు ప్రార్థనల్
గానగనీకప్రియ్యపగ • కన్నులఁ జొచ్చిప్రియాసమొందఁగా
బోనులనుంచు సింహముల • పోలికనుంచెదరేమి మాధవా॥౭౧

ఉ॥ కోవిదలిర్వ శాస్త్రముగ • డించి లిఖించెను గ్రంథరాజి లీ
లావతి దేవహూతియుబ్ర • లల్ చదువుల్ చదువంగ రాదనే
భావము సిగ్గుచేటగు ప్ర • పంచమునన్ గళలన్ని శారదా
దేవియధీనమందుగల • తీరుగ్రహించిన శ్రీరమాధవా॥౭౨.

ఉ॥ పుత్రుఁడు బావిత్రోట చెరు • వున్ గృతిసత్రము దేవగేహమీ
ధాత్రిని బున్నమిచ్చెడి వి • ధమ్మున మానవజాతికెల్లెడన్
బాత్రియెరింగి బాలికకు • భర్తగతించిన బెండ్లిసేయ స
త్పుత్రులుపౌత్రులున్ గలుగు • పున్నముగల్గును శ్రీరమాధవా॥

ఉ॥ పేరిమరవంతలేక నిసు◆భిక్షము భిక్షము గాదు రోగులన్
బాముల బెట్టి డబ్బుగొను◆వైద్యుఁడు వైద్యుఁడు గాఁడు దీనలౌ
భాముల స్వేచ్ఛనోరువని◆ పత్రికపత్రిక గాద నాథలౌ
లేముల పెండ్లిగూడదను◆ లీడరు లీడరు గాడు మాధవా॥ ౭౪

ఉ॥ కోరికెదీర మంచి తళు◆కుల్ బెళుకుల్ గల మేల్మివన్నె బం
గారపు భూషణంబులు ని◆గారపు కాలయకోట్లు సూట్లు మో
టారులు వెండిగిన్నెలు వ◆టంబుల నీయఁగలేని బీదసం
సారికుమార్తె పెండ్లియగు◆మార్గము గన్పడ దేమి మాధవా॥

ఉ॥ ప్రాయము జాలనట్టి పసి◆బాలికలన్ దమ తల్లిదండ్రులా
దాయముకై భ్రమించి స్మృతి◆దప్పితుయన్ గృశియించి క్షీణతన్
కాయము గుంగి మస్తకము◆ కంపము దాలిచి నేలపైఁ బడన్
గాయములొందు వృద్ధులకుఁ◆గట్టెద రేమితమావ మాధవా॥

ఉ॥ అక్రమపద్ధతుల్ దునిమి◆ న్యాయము స్థాపన జేయునట్టి నీ
చక్రము గాక వేఱొక◆సాధనమున్నదె లోకమందు ని
ర్వక్రములౌ విధానములు◆ రాజులఁ జేయఁగ మున్ను రాష్ట్రముల్
శక్రుఁడు బోరు కాలమున◆ శాంతిని గూర్పఁగ లేదె మాధవా॥

ఉ॥ కాకులు గోరువంకలు బ◆ కంబులు బిల్కలు చక్రవాకముల్
ఘూకములూర బిచ్చుకలు◆కోళ్లు చకోరకముల్ మయూరముల్
కోకిలముల్ కపోతములు◆ గువ్వలు మున్నగు పక్షిరాశి ని
వేకరణిన్ సృజించితివొ◆యెవ్వరు జెప్పగలారు మాధవా॥ ౭౮

ఉ॥ కాకులు గొంగలౌచు శునకంబులు మత్తగజంబులౌచు బెం
డాకులు తమ్ములౌచుకుజనాళి బుధావళియౌచు స్వప్నమం
దేకరణిం గనంబడున దేవిధి నీజగమెల్ల మిథ్యయై
నీకువినా మరెద్దియును నిల్వఁగఁజాలదు శ్రీరమాధవా॥౮౯

ఉ॥ పన్నగమెట్లు పాములను బట్టెడువాని పదాలసొంపుకై
గ్రన్ననమ్రోలఁజేరి పలు కష్టములొందునొ యట్లె తంత్రముల్
పన్నినగాథలం వినఁగఁ బర్విడుఁగాని మదీయకర్ణముల్
పున్నపునీకథల్ వినఁగఁ బోవు జవంబున శ్రీరమాధవా॥౯౦

ఉ॥ సంపెగపుష్పమందుగల సారతరంబగు తావిభృంగమా
సింపవినాశమొందునటు లింపగు నీపదపద్మగంధమా
సింపక నాదునాసికము చెచ్చెరపోవు జవాజిపున్గు క
ప్రింపుసుగంధవాసనలపై మమకారముచేత మాధవా॥౯౧

ఉ॥ పండనియగ్నిగాంచు శలభంబులమాడ్కి మదీయనేత్రముల్
దండిప్రభుండవైన తమ దర్శనసంపదఁగాంచలేక బల్
కండలక్రొవ్వులం దనరి గబ్బిచనుంగవ గల్గునట్టి స్త్రీ
మండలివంకఁజూచునటి మత్తిలఁగ్రొవ్వి తెగించి మాధవా॥

ఉ॥ జాలరిగాఁడు మందెరను జంపిభుజింపఁ దలంచి మత్స్యమా
గాలమువందు జిక్కి దరిఁ గానక దుఃఖముఁ జెందునట్లు నా
నాలుక నీపవిత్రమగు నామసుధారసముం గ్రహింపకే
క్రోలును షడ్రసంబులను గోరికతోడను శ్రీరమాధవా॥౯౩

ఉ॥ మత్తకరీంద్రమొంటిగుల • మానగవృకము చెంతప్యాహమా
యత్తముఁజేసియున్న నొక • యల్లికపైఁబను దెంచిగుంటలో
తత్తరపాటుచేఁబడు వి • థంబున నామశరీరమత్తరుల్
మెత్తుకొనుఁ త్వదీయపద • మృత్తికఁ గోరకఁ శ్రీరమాధవా॥

ఉ॥ కమ్మని తెమ్మెరల్ సడల • గా వడిగ్రిమ్మగనుమ్మదమ్ము చే
చెమ్మటగ్రిమ్మయుమ్మయొక • చిన్కుముఖమ్మున లేకనన్ని ప్రా
ణమ్ములుదిమ్మరొంటవ్యస • నమ్మధికమ్మయి సొమ్మసిల్లు గ్రీ
ష్మమ్మునమిమ్మునమ్మెడిక్రి • మమ్ము మనమ్మున లేదు మాధవా॥౮౫

ఉ॥ పెల్లున చల్లగాలి వడి • వీచఁగఁ గొల్లఁగ నెల్లదిక్కులఁ
బిల్లియు నల్లి బల్లియును • బిల్లలు బల్లిదు తెల్లవారు ఛీ
త్తిల్లగ నల్లిబిల్లి ఘటి • యిల్లుచునుండెడి శీతకాలమం
దుల్లము తల్లడిల్లికన • నొల్లదు మెల్లగ నిన్ను మాధవా॥౮౬

ఉ॥ కారుమొయిళ్లనుండి యుద • కంబులి ధారగగారి జోరుగా
దారులఁ జేరి మీరి వటు • దర్పపరంపరలఁ జెలంగగం
భీరబలాహకా రవము • భీకరమై తగు వర్షమందు కం
గారయి హృత్సరోరుహము • గానఁగ నేరదు నిన్ను మాధవా॥

ఉ॥ పుత్రులు నిల్వఁబోరు పొల • ముల్ విడిపోవును గేహముల్ చెదఁ
గాత్రము క్షీణమొందు సతి • గన్పడ దర్థము గ్రుంగు బంధువుల్
మిత్రులు దూరమౌదు రని • మిథ్యగనెంచి జగత్సుఖంబు నీ
స్తోత్రముఁ జేయువారిపద • ధూళి శిరంబున దాల్తు మాధవా॥

ఉ॥ తేనియఁ బెట్టియాగకదు ♦ తియ్యనిపాలనుఁగూర్చి యావుది
న్నానెమెసంగు కస్తురివ ♦ నంబుననుండు మృగంబొసంగి ని
ర్ధూపనముజేసికోయిల ము ♦ దంబిడి యన్యులసేవఁజేయఁగా
మానవుఁడేమిచేయవలె ♦ మానినుతాంఘ్రిసరోజమాధవా॥

ఉ॥ శారదనీవిదారవట ♦ చంపకకేసరబిల్వతాళ జం
బీరరసాలశాబరక ♦ పిత్థమధూలకవాతపోథ మం
దారతమాలవంజుల క ♦ దంబ ఖదిరా శిరీష తింత్రిణీ
భూరుహముల్ సృజించినప్రి ♦ భుండవు వాహ్వరె శ్రీరమాధవా

ఉ॥ నీవుసమస్తలోకముల ♦ నింగితెరంగు చెలంగియుండియు
రావగుణంబునొందక జ ♦ రామరణంబులఁజెందకే మనో
భావముఁబొందకే విషయ ♦ వాసనలంటకె సత్ప్రకాశ సౌ
ఖ్యావళికాలవాలముచు ♦ నట్టిస్వరూపుఁడవయ్య మాధవా॥ ౯౧

ఉ॥ చారలు బార్లుదీరగ పి ♦ సాళిరుచుల్ దళుక్కొత్తుజాళువా
చీరనివాటుమీరనున ♦ జెక్కుటిసెజ్జకు నీటుమీంగురుల్
జారజిలుంగుపయ్యెద వ ♦ చాటిడనెమ్మొయిమేల్మివన్నె బం
గారునుగేరు రాధ నిను ♦ గాంచితరించె సెబాసు మాధవా॥

ఉ॥ రాపిడిదీరుమేల్పసిడి ♦ రంగులలందిన గద్దియల్ వసం
దా పరుపుల్ నివాళెసగు ♦ ఒద్దపు మేడలు మానికంబులన్
దాపినపట్టెమంచములు ♦ దాశక చిల్వలరేని శయ్యపై
వేపఁబూనిదాల్చితివొ ♦ యెవ్వరుచెప్పఁగలారు మాధవా॥ ౯౩

ఉ॥ పన్నగవేణిచంద్రముఖి • పంకజగంధి సువర్ణగాత్రి సం
పన్నతభాగ్యశాలి నవ • పల్లవకోమలపాణి యెన్నఁగన్
కిన్నరమీటుచున్ గదన • కేళినెఱుంగని సత్యభామ నీ
సన్నిధి దానవాగ్రణినిఁజంపిన చిత్రమదేమొ మాధవా॥ ౯౪

ఉ॥ కోయనితియ్యనల్ బరపు • కూతలుగూయుచు లేతమావికెం
జాయచిగుళ్లుమేయుచున • నందులుగుల్కుచునుండుకోయిలన్
వాయసమూరకేతనము • వాటపుచంచువుతోడనొక్కిబల్
గాయములొందఁజేయునుజ • గంబిటులుండుటదేమొమాధవా॥

ఉ॥ కాలునిదూతలోయన బ • కంబుఝషంబుల జాలిలేక మా
ర్జాలముమూషకంబులను • సర్పములన్ విహగాధిపుండు శా
ర్దూలముగోవులన్ దరిమి • దోర్బలతన్ భుజియించునీజగ
జ్జాలపుగారడిన్ దెలియ • శక్యమె వారికి శ్రీరమాధవా॥ ౯౬

ఉ॥ క్రోధపుమిట్టమోహముల • గుట్టనరంబులచుట్ట ఘోరమా
వ్యాధులపుట్ట దుఃఖముల • కంతములేనటువంటిబుట్ట బల్
బాధలతట్ట క్షోభముల • పట్ట మదంబులమట్ట దేహము
య్యాదయజూపిజన్మమును • గంటగఁజేయుము శ్రీరమాధవా॥

ఉ॥ నీచరితల్ లిఖింపని మ • నీషి మనీషియుగాడు నిన్ను వే
జూచెడికోర్కెలేని యతి • సూరుఁడుసూరుఁడుగాడు భక్తితో
నీచరణాబ్జముల్ గనని • నేర్పరి నేర్పరిగాఁడు నిన్నుచే
సాచినుతించనట్టి నర • జన్మము జన్మముగాను మాధవా॥ ౯౮

ఉ॥ అండము పిండమంబుజభ ♦ వాండము నిండిన సత్ప్రచండమా
ర్తాండవికాసపావక వి ♦ రాజితపూర్ణ శశాంక మండలాల్
మెండుగ వెల్గఁజేయఁగల ♦ మేటి వెలుంగును గల్గియుండియే
యండయు లేక నేనిలచి ♦ నట్టి మహాత్ముఁడవయ్య మాధవా॥

ఉ॥ కారణమీవు లోకమున ♦ కర్తవు నీవు చరాచరాళి కా
ధారము నీవు ప్రాణులకుఁ ♦ దండ్రివి నీవల వేల్పుపెద్దకున్
శూరుఁడ వీవు పాపముల ♦ శోషిలఁజేయఁగ ఘోరదైత్య సం
హారుఁడ వీవు భావముల ♦ కందని వాఁడవు నీవు మాధవా॥ ౧౦౦

ఉ॥ మూలము లేని నా జనన ♦ ముల్ మరణంబులు నీకుఁ గ్రీడఁగా
బోలవి నాకు భారమిఁకఁ ♦ బుట్టువు గిట్టువు లేక చేసిన
న్నేలక యున్న నీచరణ ♦ మే గతియంచు మదిన్ దలంచి యే
జోలియు లేని నా యుసురు ♦ చూపుము నీకు నిజంబు మాధవా॥

ఉ॥ నేనతి మూఢుఁడన్ జడుఁడ ♦ నిన్ను స్తుతించెడి మార్గమున్ రవం
తేని యెఱుంగనట్టి మతి ♦ హీనుఁడ స్వల్పుఁడఁ బాపకర్ముఁడన్
మానవనామధారుఁడను ♦ మాయకుఁ జెన్ విషయప్రలోలుఁడన్
గాన మదీయరక్షణము ♦ కష్టము గానగు నీకు మాధవా॥ ౧౦౨

ఉ॥ చంద్రుఁడు లేని రాత్రి పతి ♦ సమ్మతి లేని సువర్ణగాత్రి రా
జేంద్రుఁడు లేని ధాత్రి చన ♦ వించుకఁ గానని మైత్రి రీతి ని
న్పొందరి దయాసముద్రమున ♦ స్నానము సేయని జన్మ వ్యర్థమౌ
యింద్రనుతాంఘ్రి వారిజ గ ♦ జేంద్ర విచార నివార మాధవా॥

ఉ॥ రాగులుభోయిరెందరో వి◆రాగులుగూలిరి మిక్కుటంబుగా
త్యాగులుగుంపుగాదనిరి ◆ దాగిరిభోగులు పుష్కలంబుగా
యోగులుగూడనేగిరిఁక ◆ నుండెడివాఁడెవఁడీజగాన నీ
వేగదయున్నికాలముల◆నేమరకుండుట శ్రీరమాధవా ॥ ౧౦౪

ఉ॥ మాధవమాధవాయనుచు ◆ మాటికిమాటికి వ్రాయజాలకే
మాధవనామలాంఛనము ◆ మాత్రమువ్రాసితినంచునీవు నా
మీఁదచలంబుఁబూనక క్ష◆మింపుముమాధవ శ్రీరమాధవా
మాధవశ్రీరమాధవర◆మాధవమాధవ శ్రీరమాధవా॥ ౧౦౫

ఉ॥ భాగ్యముభోగమాయువు శు◆భంబునుగల్గి చెలంగిసంతతా
రోగ్యులునై పరస్పర వి ◆ రోధములేక మెలంగిజ్ఞానులై
యోగ్యులునై మనిషులయి◆యుత్తములై భవదీయసత్కృపా
భాగ్యముచేఁబ్రజానమితి◆వర్ధిలుగావుత శ్రీరమాధవా॥ ౧౦౬

ఉ॥ కమ్మకులావతంసము జ◆గత్త్రయపూజ్యముపాటిబడ్డ వం
శమ్మునసత్కళాయుత ని◆శాకరబింబము పావవారి వా
హమ్ములణంచుమారుతము◆నై తగు వీరయదేశికేంద్రుసా
దమ్ములుగొల్చినిన్నుఁగని◆ధన్యుడనైతిని శ్రీరమాధవా॥ ౧౦౭

ఉ॥ ఆతతమైనకమ్మకుల ◆ మందుజనించి విశేషమైన ప్ర
ఖ్యాతిగడించినట్టి యుస◆గంటి నృసింహుఁడుబాపమాంబికా
చేతమురంజిలంగనిన◆చిన్నికుమారుఁడఁబున్నయాఖ్యుఁడన్
కై తనుగూర్చినీకిడితిఁ◆గల్వలమాలధరించుమాధవా॥ ౧౦౮

[redacted]

ప్రకటన

ఈ గ్రంథములు వలయువారు [illegible] వ్రాసి తెప్పించుకొనవచ్చును.

తెలుగు గ్రంథములకు తక్కువగా [illegible] తపాలు ఖర్చులు కొనువారలే భరించవలయును [illegible] గ్రంథముల ఖరీదు ముందుగా మనియార్డరు చేయవలయును.

గ్రంథకర్త

ఇనగంటి పున్నయ్య చౌదరి,

అప్పికట్ల (పోస్టు)

బాపట్ల తాలూకా,

గుంటూరు జిల్లా.

13632